# నిజం చెప్తాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 14-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:69 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## కుప్పకూలిన భారత స్టాక్ మార్కెట్లుసైన్యం

భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణతో నిన్న భారీగా లాభపడిన దేశీయ స్టాక్ మార్కెట్ ఈరోజు కుప్పకూలింది. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడమే దీనికి కారణం. ముఖ్యంగా ఇన్ఫోసిస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ చిప్ కంపెనీల షేర్ల అమ్మకాల ఒత్తిడితో సూచీలు పతనమయ్యాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,281 పాయింట్లు కోల్పోయి

## ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం..
# మన సంప్రదాయం

- ఆపరేషన్ సిందూర్ విజయంపై మోదీ ప్రసంగం
- మోదీ వ్యాఖ్యలను రెచ్చగొట్టేవి, వివాదాస్పదమైనవిగా పేర్కొన్న పాక్
- అయినప్పటికీ కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్ బేస్ ను సందర్శించిన మోదీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



మే13,(నిజం చెపుతాం) భారత సాయుధ బలగాలు పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం నాడు చేసిన ప్రసంగం, పాకిస్థాన్‌కు ఆయన జారీ చేసిన హెచ్చరికలు ఇరు దేశాల మధ్య మరోసారి మాటల యుద్ధానికి దారితీశాయి. మోదీ వ్యాఖ్యలను 'రెచ్చగొట్టేవి, వివాదాస్పదమైనవి'గా పేర్కొంటూ పాకిస్థాన్ ప్రభుత్వం నేడు తీవ్రంగా ఖండించింది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ, 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తిచేసిన భారత సాయుధ బలగాలను అభినందించారు. ఈ ఆపరేషన్‌లో కీలక ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయని, డజన్ల కొద్దీ ఉగ్రవాదులు హతమయ్యారని, 'అత్యంత కీలక' లక్ష్యాలు అనదగ్గ కొందరు ఉగ్రవాదులు కూడా మృతుల్లో ఉన్నారని ఆయన తెలిపారు. పాకిస్థాన్‌పై ప్రతీకార చర్యలను భారత్ కేవలం విరామం ఇచ్చిందని, పూర్తిగా ముగించలేదని మోదీ గట్టిగా హెచ్చరించారు. కాల్పుల విరమణకు తొలుత ఇస్లామాబాదే కాళ్లబేరానికి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. "ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగవు, ఉగ్రవాదం, వాణిజ్యం ఒకేసారి నడవవు, అలాగే నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు" అని మోదీ స్పష్టం చేశారు.



## జమ్మూకశ్మీర్ లో ముగిసిన
# ఎన్‌కౌంటర్...

- షోపియాన్ జిల్లాలో భీకర ఎన్‌కౌంటర్
- ముగ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతం
- షుక్రు కెల్లర్ అటవీ ప్రాంతంలో పక్కా సమాచారంతో కార్డన్ సెర్చ్

మే13,(నిజం చెపుతాం) దక్షిణ కశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఈరోజు జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. సరిహద్దు అవతల ఉన్న ఉగ్రవాద శిబిరాలపై కఠిన చర్యలు తీసుకున్న భద్రతా దళాలు, ఇప్పుడు లోయలోపల కూడా ఉగ్రవాద నిర్మూలన చర్యలను తీవ్రతరం చేశాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, షోపియాన్ జిల్లా పరిధిలోని షుక్రు కెల్లర్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న పక్కా సమాచారం భద్రతా దళాలకు అందింది. దీంతో అప్రమత్తమైన సైనిక బృందాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి, కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. గాలింపు చర్యలు కొనసాగుతుండగా, ఓ చోట ఉన్న ఉగ్రవాదులు భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా దళాలు తక్షణమే ప్రతిస్పందించి, ఎదురుకాల్పులు జరిపాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య భీకరమైన కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు లష్కరే తోయిబా ఉగ్రవాదులు మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. హతమైన ఉగ్రవాదుల నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆపరేషన్ జరిగిన ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, పరిస్థితి అదుపులోనే ఉందని అధికారులు తెలిపారు. కశ్మీర్ లోయలో ఉగ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టే దిశగా భద్రతా దళాలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయని వారు స్పష్టం చేశారు.

## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- శివాపురం వద్ద బొప్పాయి లోడ్ బొలెరోను ఢీకొన్న లారీ గాయపడిన మరికొందరు
- మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి.. అండగా ఉంటానని హామీ
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



పల్నాడు మే13,(నిజం చెపుతాం) పల్నాడు జిల్లాలో ఈ ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ఈ దుర్ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు. బొలెరో వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఈ దారుణం జరిగింది. వినుకొండ మండలం శివాపురం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బొప్పాయి కాయలతో వెళుతున్న బొలెరో వాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో తుదిశ్వాస విడిచాడు. మృతులంతా ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలుగా పోలీసులు గుర్తించారు. పనుల నిమిత్తం వీరు ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గడ్డమీదపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## 17న ఐపీఎల్ పునఃప్రారంభం..

- మే 17 నుంచి 6 వేదికలలో ఐపీఎల్‌ను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించిన బీసీసీఐ
- సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 3న ఫైనల్
- 17 నుంచి 27 వరకు మిగిలిన లీగ్ మ్యాచులు
- ఇందులో ఒక్కటి కూడా ఉప్పల్, విశాఖ స్టేడియాల్లో నిర్వహించని వైనం

*న్యూఢిల్లీ,మే13.(నిజం చెపుతాం) భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఐపీఎల్‌ను మే 17 నుంచి ఆరు వేదికలలో తిరిగి ప్రారంభించాలని బీసీసీఐ సోమవారం నిర్ణయించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 3న ఫైనల్ జరగనుంది. ఇరుదేశాల మధ్య పరిస్థితులు ఒకింత సద్దుమణగడంతో బీసీసీఐ నిన్న అత్యవసరంగా సమావేశమై ఐపీఎల్ తదుపరి షెడ్యూల్‌ను ఖరారు చేసిన విషయం తెలిసిందే.మిగిలిన 17 మ్యాచ్‌ల కోసం దేశంలో ఆరు వేదికలను ఖరారు చేసింది. ఇందులో జైపూర్,*




*ముంబయి, బెంగళూరు, లక్నో, అహ్మదాబాద్, ఢిల్లీ ఉన్నాయి. ఈ లీగ్ మ్యాచుల్లో ఒక్కటి కూడా ఉప్పల్, విశాఖ స్టేడియాల్లో నిర్వహించకపోవడం తెలుగు రాష్ట్రాల అభిమానులకు నిరాశ కలిగించే విషయం విషయం.*



## ప్రజలందరి సంక్షేమమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం.
- బయ్యారం మండలంలో లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన.
- బయ్యారం పెద్ద చెరువును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం.
-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.

8

బయ్యారం:మే. 13.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లక్ష్మి నర్సింహపురం,గంధంపల్లి ప్రజా బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ నెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.

## కల్తీ మద్యం తాగి 15 మంది
# కూలీల మృతి

- మృతుల్లో ఎక్కువ మంది ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులే
- ప్రధాన నిందితుడు ప్రభ్‌జిత్ సింగ్ సహా ఐదుగురు అరెస్ట్
- గతంలోనూ పంజాబ్‌లో కల్తీ మద్యం మరణాలు
- మృతులలో అత్యధికులు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులే



పంజాబ్ మే13,(నిజం చెపుతాం) పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మజీఠా ప్రాంతంలోని నాలుగు గ్రామాలలో కల్తీ మద్యం సేవించి 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. మృతులలో అత్యధికులు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులేనని, భంగాలీ, మరారీ కలాన్ థెర్వాల్, పాతల్‌పురి గ్రామాలకు చెందిన వారని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడు ప్రభ్‌జిత్ సింగ్‌ను అరెస్ట్ చేసినట్లు అమృత్‌సర్ రూరల్ పోలీసులు వెల్లడించారు. కల్తీ మద్యం సరఫరా వెనుక ప్రభ్‌జిత్ సింగ్ సూత్రధారి అని తేలిందన్నారు. దీంతో పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రభ్‌జిత్ సింగ్ సోదరుడు కుల్బీర్ సింగ్ అలియాస్ జగ్గూ, సాహిబ్ సింగ్ అలియాస్ సరాయ్, గుర్జంత్ సింగ్, జీతా భార్య నిందర్ కౌర్‌లను కూడా అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. బాధితులందరూ ఆదివారం సాయంత్రం ఒకే షాపులో మద్యం కొనుగోలు చేసినట్లు తేలిందని అధికారులు వెల్లడించారు.

# మునుగోడు మండలంలో టీ.యు.డబ్ల్యూ.జె కమిటీ పూర్తి నియామకం



మునుగోడు మే 13 (నిజం న్యూస్): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజె) 143 నల్గొండ జిల్లా అధ్యక్షులు గుండెగోనీ జయశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జీడిమడ్ల బాబు, ప్రధాన కార్యదర్శి నెల్లికంటి శంకర్ ఆధ్వర్యంలో పూర్తి మండల కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా దుబ్బ విజయభాస్కర్‌ను, కార్యదర్శిగా రెడ్డి మల్ల వెంకటేష్‌ను , కోశాధికారిగా జిట్టగోని వెంకటేష్‌ను నియమించారు. అదేవిధంగా బేరి రవీందర్, దుబ్బ అనిల్, ఐయితరాజు సత్యం లను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు గుండెగోనీ జయశంకర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గాలంక గురుపాదం,జిల్లా ఉపాధ్యక్షులు పోలగొని లక్ష్మీకాంత్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడి రాములు తమ నియామకానికి సహకరించినందున ధన్యవాదాలు తెలుపుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు...

# పార్లమెంటులో తుర్క కాశ కార్మికుల సమస్యలను తెలియజేయాలి...

**- చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేత రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్**



సంస్థాన్ నారాయణపురం,మే13,(నిజం చెపుతాం):పెద్ద అంబర్ పేట లో భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తుర్క కాశ కార్మిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ తుర్క కాషా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె బడేసాబ్ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించడం జరిగింది.అనంతరం బడేసాబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మండే ఎండలో బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మా కార్మికుల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డితో అన్నారు.అదేవిధంగా రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో మా తుర్క కాశ కార్మికుల సమస్యలపై మీ గళం విప్పి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగింది.అనంతరం పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ తెలంగాణలో ప్రత్యేకంగా తుర్క కాశ కార్మికులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అదేవిధంగా పార్లమెంటు సమావేశాలలో తుర్క కాశా కార్మికుల సమస్యలపై మాట్లాడి కేంద్ర ప్రభుత్వంతో కూడా అభివృద్ధికి నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కకాశ కార్మిక సంఘం నాయకులు,పుర్లకుంట జానీ, తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి ఆకు పూజ చందన అభిషేకం



ఆలేరు మే 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బ్రహ్మం గారి గుడిలో మంగళవారం నాడు అరే మోహన్ దాస్ - స్వాతి దంపతులు ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ మరియు చందన అభిషేకం చేపించడం జరిగింది.పూజ ఆనంతరం వారి స్వగృహం నందు హనుమాన్ మాల వేసుకున్న మాల దారులకు భిక్ష ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో హనుమాన్ స్వాములు పత్తి వెంకటేష్,పంతం కృష్ణ,బంద్రు సిద్దులు,జల్లి మహేష్,ఏలుగల సంతోష్,బంద్రు చంద్రమ్,కరుణాకర్,రంజిత్ రెడ్డి,బేతి వెంకటేష్,సంతోష్,ఆలేటి ఎలందర్,ఎగ్గిడి ఆంజనేయులు,మరియు హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కీ,,శే,,అమరజీవి కామ్రేడ్ నూనె చిరంజీవి సంతాప సభ



డిండి మే 13, నిజంచెపుతాం : డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో నల్లగొండ జిల్లా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ నూనె చిరంజీవి సంతాప సభలో పాల్గొని వారిని స్మరించుకుంటూ కళాకారులు పాటలతో వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కార్యదర్శి చెలం పాండురంగరావు,మనసుపాట మహేష్,ఇరిగినాగరాజు,నూతనగంటి హన్మంతు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,వారి తమ్ముడు నూనె రజిని కాంత్,వారిబంధువులు,గ్రామస్థులు అందరు పాల్గొన్నారు.

# లేగ దూడ పై దాడి చేసి చంపిన విధి కుక్కలు

**- పట్టించుకొని అధికారులు.**
**- నష్ట పోతున్న రైతులు.**



ఆలేరు మే 13 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని సోమరాజు గూడెం సమీపం లోని రైతు జి.అంజయ్య కు చెందిన వ్యవసాయ భూమి వద్ద మంగళవారం నాడు ఉదయం 5 గంటల ప్రాంతం లేగ దూడ పై విధి కుక్కలు దాడి చేసి క్రూరంగా చంపిన ఘటన చోటుచేసుకుంది.ఇట్టి విధి కుక్కలు దారి వెంబడి వెళ్ళే మనుషులను కరుస్తున్నాయి,పాడి పశువులను అతి దారుణంగా కరిచి చంపుతున్నయి,అయిన కూడా అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని ప్రజల ప్రాణాలు,పాడి పశువుల ప్రాణాలు కాపాడాలని,వెంటనే వీధి కుక్కలను హతమార్చాలని ప్రజలు,రైతులు అధికారులను కోరుకుంటున్నారు.

# జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు ఇవ్వాలి

**- టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ డిమాండ్**



డిండి మే13, నిజంచెపుతాం : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజా అవసరాలను, మరియు ప్రజల సమస్యలను ఎలిగేత్తి చూపి ప్రభుత్వాలచే పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం ఫోర్త్ ఎస్టేట్ గా భావించే మీడియా, పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వేతనం లేకపోయినా ప్రజాహితం కోసం జర్నలిస్టులుగా ఎంచుకున్న వృత్తి కోసం పాటుపడుతూ సమాజంలో గౌరవం తప్ప ప్రభుత్వం వారికి ఎలాంటి పథకాలు జీవన వృద్ధి కల్పించకపోవడం మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులు జీవనం సాగించాలంటే ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకంలో జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని ఆయన అన్నారు జర్నలిస్టులకు హెల్త్ కార్డు లు అన్ని ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రులలో చలామణి అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన అన్నారు ప్రభుత్వం వెంటనే అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను అందించి ఇందిరమ్మ ఇండ్లు ,రాజీవ్ యువ వికాసం పథకాల్లో,ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రతి రైతు ఐడి కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోండి

**- 11 అంకెలతో ప్రత్యేక నెంబర్ కేటాయింపు**
**- రేపటి నుండి ఏఈ ఓ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోండి**
**- ఐడి తో ఆధార్ పట్టాదారు పాసుబుక్ ఫోన్ నెంబర్ లింక్**
**- భూమి రకం పంటల సాగు వివరాలు నమోదు**
**- కేంద్ర అగ్రికల్చర్ స్కీములకు కీలకంగా ఫార్మర్ ఐడి**
**- వ్యవసాయ రంగంలో డిజిటల్ విప్లవం**
**- డిండి మండల రైతులు సద్వినియోగం చేసుకోండి - రహేనా మండల వ్యవసాయ అధికారి.**



డిండి మే 13, నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలో నేడు రైతు వేదిక నందు డిండి మండల వ్యవసాయ అధికారి రెహానా ప్రతి రైతుకు ఐడి కార్డు 11 అంకెలతో ప్రత్యేక నెంబర్ కేటాయింపు కొరకు వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులతో, రైతులతో సమావేశం అయి పలు సూచనలు చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ ఐడి ప్రాజెక్టు అమలుకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది ఈ ప్రాజెక్టు కింద ప్రతి రైతుకు 11 నెంబర్లు యూనిక్ ఐడి కేటాయించి వారికి ఉన్న భూమి రకం సాగు వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో దానిలో భాగంగా దిండి మండలం నందు అన్ని గ్రామాలలో ప్రతి రైతుకు ఐడి కార్డు కొరకు రిజిస్ట్రేషన్ రైతుల వివరాలు నమోదు చేయలని ఇప్పటికే అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ల కు శిక్షణ ఇచ్చిన ప్రభుత్వం నేటి నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అమలవుతున్న ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ విప్లవం రానుందని మండల వ్యవసాయ అధికారి రెహనా రైతులకు తెలపడం జరిగిందిఫార్మర్ ఐడి అనేది రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు ఇది ఆధార్ కార్డుతో లింక్ అయ్యి ఉంటుంది ఈ 11 అంకెల ఐడి తో రైతు పేరు ఆధార్ నెంబర్ మొబైల్ నెంబర్ పట్టాదారు పాస్ బుక్ వివరాలు భూమి రకం సర్వే నెంబర్లు సాగు చేసిన పంటల తదితర సమాచారం నమోదు చేస్తారు ఈ ఐడి ద్వారా రైతు సాగు వివరాలు చిట్టా అంతా ఓకే క్రిక్ లో తెలుసుకోవచ్చు కేంద్ర హెూమం చేస్తున్న కిసాన్ సమ్మర్ నిధి సాయి హెల్త్ కార్డు ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు ఇది తప్పనిసరి కానుంది ఈ ఐడి లేకుండా రైతులకు ఈ పథకం ప్రయోజనాలు లభించవు అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రైతు భరోసా రైతు బీమా వంటి పథకాలకు ఈ ఫార్మారెడ్డి అవసరం లేదని తెలిపారు. డిండి మండల రైతులు తమ తమ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల వద్ద రైతు ఐడి కార్డ్ కొరకు ఆధార్ పట్టేదారు పాసుబుక్ ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని డిండి మండల రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు

# తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల,మునుగోడు,సంస్థాన్ నారాయణ పురం



సంస్థాన్ నారాయణపురం,మే13,(నిజం చెపుతాం):ఇంటర్మీడియట్ ప్రథమ సం లో 2025-26,విద్యా సంవత్సరానికి ప్రవేశము కొరకు 2025,10వ పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన బాలురకు తేదీ.15.05.2025 న 11.00 గంటలకు తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల(బాలుర),మిర్యాలగూడ (అవంతిపురం),లో కౌన్సిలింగ్ నిర్వహించబడును.అట్టి కౌన్సిలింగ్ కు హాజరగు విద్యార్థినీ విద్యార్థులు 1.బదిలీ ధృవీకరణ పత్రము,2.పదవ తరగతిలో సాధించిన మార్కుల మేమో (2024-25),3.స్టడీ,కండక్ట్ సర్టిఫికేట్,4.కుల ధృవీకరణ పత్రము, 5.ఆదాయ ధృవీకరణ పత్రము (2024-25, గ్రామీణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.1,50,000/-పట్టణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.2,00,000/- కు మించరాదు),6.ఆధార్ జిరాక్స్ మరియు స్పోర్ట్స్,అర్ఫాన్,పీహెచ్సీ ధృవీకరణ పత్రములు,3 కలర్ ఫోటోలు,రెండు జతల నకలు కాపీలుతో హాజరు కాగలరని ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ రీజియన్ శ్రీ ఇ.బలరాం,తెలిపారు. ఈ విషయమై గిరిజన గురుకుల కళాశాల, సంస్థాన్ నారాయణపురంప్రిన్సిపాల్,ఎన్.లింగారెడ్డి.తెలియజేశారు.

# భిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం పంపిణీ



ఆలేరు మే 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని చింతల్ బస్తికి చెందిన మొరిగాడి సత్తమ్మ ఇటీవల మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం మంగళవారం నాడు ఆలేరు బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు మొరిగాడి శ్రీశేలం,మల్లేష్ లకు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలేరు మాజీ కౌన్సిలర్ బేతి రాములు,మాజీ కో ఆప్షన్ సభ్యులు సీసా రాజేష్ గౌడ్,మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్,4వ వార్డు బి.ఆర్.ఎస్ అధ్యక్షులు సీసా సత్తయ్య,గణగాని ఆనంద్ గౌడ్,భిక్షమయ్య గౌడ్,యువసేన అధ్యక్షులు గోరెమియా,బి.ఆర్.ఎస్ యువజన నాయకులు సంతోష్,ఎండీ.ఫయాజ్, చీట్టిమిల్ల వెంకటేష్,గట్టు శ్రీనివాస్,మొరిగాడి వెంకటేష్,బొల్లారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన సామాజికవేత్త సుంకె ప్రసాద్



యాదగిరిగుట్ట, మే13(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామానికి చెందిన మీస లక్ష్మి ఇటీవల మరణించగా. వారి కుటుంబాన్ని సామాజికవేత్త కాంగ్రెస్ నాయకుడు సుంకె ప్రసాద్, సాదువెల్లి తాజా మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి తో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పు శ్రీరాములు, డొంకెన పాండు, కమటం బాలరాజు, ఇప్ప రాజయ్య, డొంకెన లక్ష్మయ్య, శ్రీకాంత్, కమటం బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి మండల అధ్యక్షులు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు



సంస్థాన్ నారాయణపురం,మే13,( నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజ్ జన్మదిన వేడుకలను పార్టీ బిజెపి ఆఫీసు నందు బిజెపి పార్టీ మండల నాయకులు జరుపుల వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు షాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జరుపుల వినోద్,రాసాల యాదగిరి,సంపతి సుధాకర్ రెడ్డి,గూడూరు మంజునాథరెడ్డి,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు మెగావత్ రాజు నాయక్,కరంటోత్ రమేష్,పాలెం వీరేశం,పార్టీ నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతీ గింజను కొంటాం





**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠీ**
**- కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.**
**- ధాన్యం తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలి.**
**- రైతులు వ్యయ భారం తగ్గించేందుకే ప్రజా ప్రభుత్వం గ్రామాల్లో -ధాన్యం కొనుగోలు కేంద్రాలు.- ఎమ్మెల్యే శ్రీ లినేనావత్ బాలు నాయక్**

డిండి మే 13, నిజంచెపుతాం డిండి మండలంలోని చెరుకు పల్లి, కామేపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుకోలు కేంద్రాలను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ:- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ఈ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను పంట రుణమాఫీ కోసం ఖర్చు చేసి సంపూర్ణంగా రుణమాఫీ చేశామని అన్నారు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని,కొనుగోలు కేంద్రాలలో రైతులు వారి పంటలను అమ్మి సరైన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారుసన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.ధరణి ఉన్నప్పుడు రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది... కానీ భూభారతితో అధికారులే రైతుల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించబోతున్నారు..రైతులు పొలంలో కష్టపడి పంటలు పండిస్తేనే కోటీశ్వరుడికి అయినా పేదవాడికి అయినా అన్నం పెట్టేది రైతే అని అన్నారు.కష్టపడి పంట పండించిన రైతుకు వ్యవసాయ మార్కెట్ లో ఎలాంటి కష్టం లేకుండా ధాన్యాన్ని అమ్ముకుని ఆనందంగా ఇంటికి వెళ్ళే విదంగా ప్రజా ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నాం అని అన్నారు.ఇది రైతు ప్రభుత్వం, రైతుల మేలుకోరే ప్రభుత్వం.ధాన్యం కొనుగోలు లో నల్గొండ జిల్లా అగ్రగామిగా నిలుస్తుంది.అనంతరం %=ఇూ% కార్యాలయంలో మిల్లర్లతో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,%ూూజం% చైర్మన్లు,సంబంధిత అధికారులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు,%చీూఖ×% నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తోట భిక్షం స్ఫూర్తితో కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయాలి..

**- మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి.**
**- తోటబిక్షం 4 వ వర్ధంతి సందర్భంగా సిఐటియు పిలుపు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 13, (నిజం చెప్తా%శీ% న్యూస్)కార్మిక నాయకులు తోట బిక్షం స్ఫూర్తితో జిల్లాలో కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సి ఐ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్లు పిలుపునిచ్చారు. సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు తోట బిక్షం 4 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన స్థూపం వద్ద జెండాని తోట శ్రీనివాస్ ఆవిష్కరించారు. పూల మాల వేసి నివాళులు అర్పించారు. సభకు సిఐటి పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ తోట బిక్షం క్రమశిక్షణ కలిగిన నాయకుడు అని అన్నారు. ఎన్ని కేసులు నిర్బంధాలు ఎదురైనప్పటికీ అధిగమించి ప్రజల పక్షాన పని చేశారని కొనియాడారు. ఆయన మృతి చెంది నాటి నుండి నేటి వరకు, భవిష్యత్తులో ఆయన ప్రజల మధ్య అమరజీవిగా ఉంటారని అన్నారు. ఎర్రజెండా విశ్వాసనీయ నేతగా తోట బిక్షం ఉన్నారని ఆయన మృతి పేద ప్రజలకు, కార్మిక వర్గానికి, కమ్యూనిస్టు పోరాటాలకు తీరనిలోటని అన్నారు. కష్టజీవులు శ్రమజీవుల పక్షాన కార్మిక వర్గ దృక్పథంతో పని చేసిన నాయకుడు తోట భిక్షం అని కొనియాడారు. కార్మికుల పక్షాన రాత్రి పగలు పనిచేస్తూ కష్టసుఖాల్లో వారి వెంట నిలిచిన నేత తోట బిక్షం అని అన్నారు. తోట బిక్షం చిన్ననాటినుంచే కార్మిక వర్గ దృక్పథంతో పని చేశారని అని అన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రతినిత్యం కార్మికుల పక్షాన పని చేశారని కొనియాడారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఆవలంబిస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణ గంటి రాజన్న, సమ్మెట రాజమౌళి రావుల రాజు, హేమ నాయక్, తోట యాకయ్య, మల్లయ్య, కోటేశ్వరరావు, సుధాకర్ వెంకన్న పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..

**- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే13, (నిజం చెప్తా%శీ% న్యూస్)యువత వారి భవిష్యత్తు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకుదూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చుడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

# యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి తో మాట్లాడి నిదులు మంజూరు చేయిస్తా

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**




గార్ల, మే 13, నిజం న్యూస్:- గార్ల మండలం రాంపురం పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాకాల యేటి వద్ద నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. మూడవ రోజు మే 13, న నిరాహార దీక్ష శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి దీక్ష విరమింప చేశారు. దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అనేక ఉద్యమాలు నిర్వహించారు. చేస్తున్న పోరాటంలో ప్రజల సమస్య ఉన్నదని, దశాబ్ది కాలంగా మీరు చేసిన పోరాటాలకు అభినందిచారు. గత మూడు రోజులగా నిద్రాహారాలు మానేసి సంఘటితంగా నిరాహార దీక్ష చేసినందుకు విప్లవ అభినందనలు తెలియజేస్తూ ఈ పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం స్వయాన పోరాటం చేసి సాధిస్తానని, రాష్ట్ర ప్రభుత్వం తో పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జికి నిదులు మంజూరు చేయించి నిర్మాణం కొరకు నిరంతర కృషి చేస్తానని కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. ఈ నెల 17 తేదీన జిల్లా మండల ముఖ్యనాయకత్వం తో ఉపముఖ్యమంత్రి బట్టీ విక్రమార్కతో భేటి కానున్నట్టు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి తెలియజేశారు. ఈ దీక్ష లో పాల్గొన్న, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,రాగం రమేష్,దార్ల నాగేష్,సింగు రమేష్,దూపాటి జనార్దన్,మాగం లోకేష్,ఇరుగు వెంకటేష్,పొన్నం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.అజయ్ సారథి,పెరుగు కుమార్, జంపాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





మహబూబాబాద్ మే 13 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ )దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వంరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, సూపర్డెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరగా గోదాములకు పంపించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 13 (నిజం చెపుతాం)మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అకాల వర్షాలు పడుతుండటంతో రైతులు వరికొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తూకాలు చేసి వెంటనే పంపాలని సూచించారు. సన్నరకంతో పాటు దొడ్డు రకం వడ్లు తూకాలు చేసిన వెంటనే గోదాములకు పంపాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ,సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్,డి ఆర్ డి ఏ ఉ మాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్ డి ఎం రమేష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సిమెంటు పరిశ్రమలలో కాంట్రాక్ట్ వర్కర్స్ శ్రమను దోపిడీ చేస్తున్నారు



హుజూర్ నగర్ మే 13 నిజం చెపుతాం న్యూస్ పరిశ్రమ యాజమాన్యంలు కార్మికు టాప్ల శ్రమన్ దోపిడీ చేస్తున్నారని కృష్ణ పట్టే ఏరియా సిమెంట్ క్లస్టర్ కమిటీ సభ్యులు టిఎన్ టియు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆరోపించారుమేళ్లచెరువు మండలంలో వివిధ సిమెంట్ పరిశ్రమలలో పనిచేసే కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 20,న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్క కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు. వివిధ పరిశ్రమలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పనా ఏ ఒక్క యాజమాన్యం ఇది అమలు చేయటం లేదని అమలు చేయనియాజమాన్యంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరినారు ముఖ్యంగా ఒక పరిశ్రమలో పొద్దున్నే పెద్ద పెద్ద యోగాలు గురించి చెప్పిన పరిశ్రమ యాజమాన్యం కార్మికుల బైకులు కూడా వదలకుండా స్టాండింగ్ పీజులు వసూల్ చేయటం ఎంత అన్యామో ఎంత మోసమో ప్రజలు గ్రహించాలని ఇది ప్రతి ఒక్క పార్టీ ఖండించాలని కోరారు ఇలాంటిది వసూల్ ఏ పరిశ్రమలో కూడా లేదు తక్షణమే కార్మికులు న్యాయమైన వేతనం కనీస వేతనం నెలకి 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు లేని ఎడల ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ప్రతి ఒక్క కార్మికులు పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ వెంకటేష్ నాగేశ్వరరావు ఎంకన్న శ్రీను అజార్ కృష్ణ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## 11 వారం కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

జన్నారం, మే 13, ( నిజం చెపుతాం న్యూస్): యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రం లో గత 11 వారాలుగా ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కొనసాగుతుంది. ఎండలు మండు టుండటంతో వార సంత కు వచ్చే ప్రజల దాహార్తి ని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ముడుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, పిసిఆర్ ఫౌండేషన్ సభ్యులు , ప్రశాంత్, కుమార్, పాల్గొన్నారు



## దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరులకు నివాళులు

జన్నారం , మే 13 , (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మాదిగ సంఘం ఆధ్వర్యంలో దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మురళి నాయక్,మహమ్మద్ ఇంత్యాజ్, సురేంద్ర సింగ్ మెగా గార్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండుకూరి ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి జంగం రవి,ఆదర్శ కళా సంస్థ అధ్యక్షులు లింగంపల్లి రాజలింగు,దళిత రత్న కొండుకూరి రాజు,మండల సీనియర్ నాయకులు దుమల్ల ఎల్లయ్య,ప్రచార కార్యదర్శి ముల్కల్ల రమేష్,కొండుకూరి ప్రశాంత్,జిలుకర హరీష్,కరణ్,రాజేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పాస్లీక్ కవర్లను ఉపయోగించే వ్యాపార సంస్థలకు జరిమాన

నేరేడుచర్ల, మే 13 నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు వాణిజ్య సంస్థలలో మంగళవారం మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేసి 120 మైక్రాన్ల కన్న తక్కువ కవర్లను వినియోగిస్తున్న వారికి జరిమాన విదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ షేక్. యాకూబ్ పాష తన సిబ్బందితో బేకరారీలు, టిపిన్ సెంటర్లు, కిరాణ షాపులు, సూపర్ మార్కెట్లను తనిఖీ చేసి 120 మైక్రాన్లకన్నా తక్కువగా ఉన్న 15 కేజీల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి ఒక్కొక్కొ హొటల్, బేకరీకి రూ.500 చొప్పున జరిమానా విధించారు. 120 మైక్రాన్ల కన్న ఎక్కవగా ఉన్న పాస్టిక్కు మాత్రమే వాడాలని లేని పక్షంలో జరిమాన విధించి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటీరి



ఇన్స్పెక్టర్ షరీఫ్, పర్యావరణ ఇంజనీర్ ప్రవీణ్ వార్డు అధికారులు, మున్సిపల్ కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు

## సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదు

**- మంత్రి సీతక్క**

జన్నారం, మే13, (నిజం చెపుతాం న్యూస్): కుల సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదని జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయత్ రాజ్ మంత్రి సీతక్క అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీల మూడు రోజుల శిక్షణ ముగింపు మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో మంగళవారం నిర్వహించగా, ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%%% అనాదిగా ఆదివాసులు కుల, సంప్రదాయ కట్టుబాట్లకు కట్టుబడి ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల హక్కుల కోసం పోరాడుతుందని, కాంగ్రెస్ తోనే అన్ని సాధ్యమైతాయని ఆమె చెప్పారు. అనాదిగా ఆదివాసీలు అడవుల్లో ఉంటూ ఆచార కట్టుబాట్లతో మెలుగుతున్నారని ఆమె తెలిపారు.బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాలరాస్తుందని, ఆర్ఎస్ఎస్ మను ధర్మాన్ని నమ్ముతుందని, ఆదివాసీలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నమ్ముతారని ఆమె చెప్పారు. ఆదివాసీలను విద్యా, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువస్తూ చైతన్య పరుస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ





జాతీయ కన్వీనర్ కొప్పు రాజు, ట్రై కార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఏఐసీసీ జాతీయ కన్వీనర్ రాహుల్ బాల్, ప్రోగ్రాం ఇన్చార్జి రానాప్రతాప్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్, మాణిక్యం, పార్టీ సీనియర్ నేతలు జి.మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, ఎం.రాజశేఖర్, ఎస్పీరెడ్డి, అజ్మీర నందునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- సిఐటియు మండల అధ్యక్షుడు నీల రామ్మూర్తి.**

నేరేడుచర్ల మే 13 నిజం చెపుతాం న్యూస్:ఈనెల 24న దేశ వ్యాప్తంగా చేపట్టే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం సీఐటీయు ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డికి సమ్మె నోటీసున అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విదానం రద్దు చేయడం కోసం చేపట్టే సార్వత్రిక సమ్మెకు సహకరించి జయప్రధం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్.



జానీ, రాములు, మట్టయ్య, రాము, శ్రీహరి, శోభన్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ సేవకు అందిన పురస్కారం

ఇచ్చోడా మే 13( నిజం చెపుతాం ): ఇచ్చోడ మండలంలోని ఆరుణోదయ మండల సమైక్య లో సీసీగా పనిచేస్తున్న కడదారపు భాస్కర్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు రాష్ట్ర స్థాయిలో అవార్డు లభించింది ఇచ్చోడ క్లస్టరు పరిధిలో బ్యాంకు రుణాలు మరియు ఎంటర్ప్రైజెస్ స్కూలుకు వచ్చిన పిల్లల యూనిఫాం సెంటర్ 100% పూర్తిగా చేసినందున గాను రాష్ట్రస్థాయి అవార్డు లభించిందనీ తెలిపారు మంత్రి సీతక్క చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషం అని అయన తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు



## 4 కోడ్ లనురద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి

హుజూర్ నగర్ మే 13 నిజం చెపుతాం న్యూస్ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి హుజూర్న ఏ ఐ టి యు సిఆధ్వర్యంలో ఈరోజు హుజూర్నగర్ సిపిఐ కార్యాలయంలో సమావేశం జరిగింది ఈ సమావేశంలో లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగం పైగా ఉన్న కార్మిక లోకానికి కేంద్రంలోనరేంద్ర మోడీ ప్రభుత్వం చట్ట సవరణ పేరుతో పెట్టుబడి వర్గానికి అనుకూలంగా బడా పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ వారు కనుసన్నల్లో ప్రభుత్వాలు నడుపుతూ కార్మిక చట్టాలను కాలరాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వంపై నిరసనగా ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలని వారు కార్మికు లోకానికి పిలుపునిచ్చారు దేశంలో స్వతంత్రానికి ముందే అనేక హక్కుల సాధించుకున్నప్పటికీ నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 రకాల చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుంది ఇలాంటి కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్న నరేంద్ర మోడీని వారి విధానాలకు నిరసనగా జరిగే సమ్మెలో కార్మికులు అందరూ వారి వారి పరిశ్రమల్లో కారా నాలో సమ్మె నోటు ఇచ్చి సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొనాలని పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం కార్మిక హక్కులను కాపాడుకుందాం సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి అన్ని కార్మికుల పనికి పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జెట్టి ప్రసాద్ ముడుసు పాపారావుబేజ్జం రమేష్ నరిసింహారావుతదితరులు పాల్గొన్నారు




## అణగారిన ప్రజల చైతన్యం కోసమే లక్ష కిలో మీటర్ల రథయాత్ర...

ఇచ్చోడ మే 13( నిజం చెపుతాం): బీసీ యస్సి ఎస్టీ జె ఏ సి మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డా.విశారదన్ మహారాజ్ 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రలో భాగంగా ఇచ్చోడ మండల కేంద్రంలో సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథి గా విచ్చేసిన బీసీ యస్సి ఎస్టీ ప్రజల నాయకుడు రక్షకుడు,మా భూమి రథ యాత్ర సారధి డా. విశారధన్ మహారాజ్ హాజరు అయ్యి ప్రసంగిస్తు తెలంగాణ గడ్డ పైనా 93% ఉన్న పిడిత సమాజానికి సరై నా విద్య,వైద్యం, ఉపాధి భూమి ఇల్లు కోసం ఈ పోరాటం సాగుతుందని ,వేల యేండ్ల రెడ్డి,వెల్మ ల,కమ్మ ,ఆగ్రా కుల లా దోపిడి వల్లనే మన కష్టాలు కన్నీలు అని అనాగారిన ప్రజలు అదికారంలోకి రావలని ఆ చైతన్యం కోసమే యాత్ర సాగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ప్రజలు మరియు %దీజ రాజ ా% ముస్లిం కులాల సంఘాల నాయకులు సురేష్,




పిల్లినరేష్, నరాల రమణ, తిరుమల గంగయ్య, డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఏఐవైఎఫ్ జాతియ మహాసభల కరప్రతం విడుదల చేస్తున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీను

నేరేడుచర్ల, మే 13 నిజం చెపుతాంన్యూస్: నేటి సమాజంలో యువత పాత్ర చాలా కీలకమని, దేశం తలరాత మార్చే సత్తా కేవలం యువతకే ఉందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు.ఈనెల 15 నుంచి 18 వరకు తిరుపతిలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభల కరపత్రాలను మంగళవారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సామాజ చైతన్యమే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం కోసం కుల, మతాలకు అతీతంగా అందరూ ఏకతాటి పైకి వచ్చిన విధంగానే భవిష్యత్తులో కూడా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అధ్యక్షుడు భరత్, శ్రీనివాస్, వివేక్, రాము పాల్గొన్నారు.




## భారీ వాహనాల అనుమతికై మంత్రికి వినతి

జన్నారం, మే 13, (నిజం చెపుతాం న్యూస్): భారీ వాహనాలను అనుమతించాలంటూ మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. జన్నారం మండల పర్యటనకు వచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కకు మంగళవారం మధ్యాహ్నం స్థానిక హరిత రిసార్ట్స్ లో అటవీ ఆంక్షలు సమితి సభ్యులు జన్నారం మీదుగా భారీ వాహనాలను అనుమతించాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వామన్ , కోడూరి చంద్రయ్య , శ్రీరాముల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిగటిద్దాం

**- 4లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం**
**- మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 13 (నిజం చెపుతాం) స్థానిక ఖానాపూర్ పట్టణంలోని పిఆర్టి భవనంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ కార్మికులకు పిలుపునిచ్చారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికొద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కావున కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష, గంగామణి, ఆశ వర్కర్ యూనియన్ డివిజన్ కార్యదర్శి కమల, ఉపాధ్యక్షులు వినోద,మమత,సప్న తదితరులు పాల్గొన్నారు.ం

# ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి రాజన్న**



ఉమ్మడి ఆదిలాబద్ బ్యూరో మే 13 (నిజం చెపుతాం) ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) ఆధ్వర్యంలో దిల్వార్పూర్ మండల్, సిర్గాపూర్ బీడీ ఫ్యాక్టరీలో సమ్మె నోటీసు బీడీ యాజమాన్యానికి అంద జేశారు చేశారు.ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి కే. రాజన్న. మాట్లాడుతూ గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు. శ్యామ్ రావు .లక్ష్మి .లక్ష్మణ్.మనోహర్. రాజేందర్. గంగాధర్. లింగన్న. తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్:మే 13( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ నగర్ లో సంబంధిత సిబ్బందిచే నాలా పూడిక తీత పనులను చేయించడం జరిగింది మరియు ప్రేమ్ నగర్ లో నల్ల నీరు లో ప్రెషర్ వస్తుండడంతో సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే లో ప్రెషర్ సమస్యని పరిష్కరించవలసిందిగా కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా, వినయ్ హేమలత,భార్గవి స్థానిక బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇర్విన్ లో ఎస్సీ స్మశాన వాటిక కబ్జాకు యత్నం



ఘాడ్గుల మే 13 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో గత నూరేండ్ల క్రితం నుండి సర్వేనెంబర్ 816,825లో ఎస్సీ (మాదిగలు) 3 ఎకరాల 25 గుంటల భూమిని స్మశాన వాటికగా వినియోగించుకునే వారమని గ్రామానికి చెందిన బావండ్లపల్లి జంగయ్య,సిందల మైసయ్య,ఒగ్గు మల్లేష్,బద్ది రాజు వీరితోపాటు మరికొంతమంది చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని యేండ్లుగా ఈ పొలం కుందారం వంశస్థుల ఆధీనంలో ఉండగా వాళ్ళు ఈ పొలాన్ని పలుమార్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మడానికి యత్నించగా ఎస్సీలు అడ్డుపడడంతో వాళ్ళు వెనక్కి తగ్గి కొన్ని యేండ్ల తర్వాత మండలంలోని కోలుకులపల్లి గ్రామానికి చెందిన బట్టు నర్సిరెడ్డికి లోలోపల అమ్మినట్టు వారు చెప్పారు.ఈ స్మశాన వాటికను ఆయన ఏ విధంగా కొనుగోలు చేశారో ఆయనకే తెలియాలని వారు పేర్కొన్నారు.ఆయన ధన బలంతో గత రెండు సంవత్సరాల క్రితం ఆ స్మశాన వాటికలో చెట్లు తొలగిస్తుండగా అడ్డుపడినట్టు వారు చెప్పారు.ఆ స్మశాన వాటికకు బట్టు నర్సిరెడ్డి టీఫన్ రుసుము చెల్లించి సర్వే చేయాలని అధికారుల చుట్టూ పలుమార్లు తిరగడంతో మంగళవారం సర్వే చేస్తున్నట్లు ఎస్సీలకు తెలియడంతో ఆ పొలం వద్దకు వెళ్ళి ఆందోళన చేపట్టినట్టు వారు చెప్పారు.ఇదిలా ఉంటే సంబంధిత అధికారుల తప్పిదంతో గత వందల సంవత్సరాల నుండి స్మశాన వాటికగా మార్చాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేదని వారు వాపోయారు.ఇప్పటికైనా ఈ విషయంపై సంబంధిత అధికారులు చొరవ చూపి ఆ భూమిని స్మశాన వాటికగా రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.పూర్తి ఆధారాలతో మరో కథనంతో పాఠకుల ముందుకు.

# జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మ్మెల్యే పంతం నానాజీ ఆద్వర్యంలో పళని క్షేత్రంలో ప్రత్యేక పూజలు







కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు)మే 13:పెహల్గం ఉగ్ర దాడిలో మృతి చెందిన పర్యాటకులకు మరియు పాకిస్తాన్ బోర్డర్ కాల్పుల్లో మృతి చెందిన సామాన్య పౌరులు, సైనికుల ఆత్మ శాంతి కలగాలని కోరుతూ, మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి మద్దతుగా, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడానికి, భారత సైన్యానికి దైవ శక్తి కుడా అండగా ఉండాలనే సంకల్పంతో సుమారు 100 మంది జన సేన నాయకులు, జనసైనికులు తో పళనీ క్షేత్రం శ్రీ మురుగన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు స్థానిక మీడియా సమావేశం లో కాకినాడ రూరల్ శాసన సభ్యులు శ్రీ పంతం నానాజీ తెలిపారు...ఈ కార్యక్రమం లో కాకినాడ రూరల్ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారూ

# పిడుగుపాటుతో గేదే మృతి



మాడ్గుల మే 13 (నిజం చెపుతాం )మాడ్గుల మండలం నర్సాయపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన గాలివానకు పిడుగుపాటుకు గురై గేద మృతి చెందింది. సంఘటనకు సంబంధించి మంగళవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రైతు కడారి యాదయ్యకు చెందిన పాడిగేదె రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలంలో చెట్టు కింద కట్టేసి వచ్చాడు. సోమవారం రాత్రి పిడుగు పడి గేదె మృతి చెందినట్లు వారు తెలిపారు.గేదె విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ద్వారా సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బండారు చంద్రరావు (బీసీ ఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్యోతిర్మయికి డాక్టర్ రాజశేఖర్ సన్మానం




భద్రాచలం మే 13 (నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో పిహెచ్డీ చేసి డాక్టరేట్ పొందిన భద్రాచలం డివిజన్ కు చెందిన ఈసం జ్యోతిర్మయకు బండారు చంద్రరావు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమానికి బిసిఆర్ ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ పి రాజశేఖర్ మాట్లాడుతూ జ్యోతిర్మయి ఫిజిక్స్లోడాక్టరేట్ పొందటం భద్రాచలం ఏజెన్సీకే గర్వకారణమని అన్నారు. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. వారి తల్లిదండ్రులను కూడా ఆయన అభినందించారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎం వి వి ఎస్ నారాయణ, ట్రస్టుల జిల్లా కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి తదితరులు మాట్లాడుతూ జ్యోతిర్మయి కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ పి రాజశేఖర్ జ్యోతిర్మయిని శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్ఛం మెమొంటో అందించారు. ట్రస్టు సభ్యులు ఆమె తండ్రి అనంతయ్య ని కూడా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు రామ్మోహన్ రావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, రాజబాబు తదితరులు పాల్గొని జ్యోతిర్మయకు అభినందనలు తెలియజేశారు. ట్రస్టు సభ్యులు వైవి రామారావు, డి లక్ష్మి, కొలగాని రమేష్, ఎం లీలావతి, యు జ్యోతి, జీవనజ్యోతి, బిబిజి తిలక్, కోరాడ శ్రీనివాసరావు, ఎస్ భూపేందర్, ఎస్ అజయ్ కుమార్, కుంజా శ్రీనివాసరావు, ధనకొండ రాఘవయ్య, కే రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి గూటి జోలికి వస్తే.. సహించం..







**- అర్హులకు ఇందిరమ్మ ఇల్లు.. మంజూరు చేయాలి.. అనర్హులను తొలగించాలి..**
**- చర్ల సిపిఎం పార్టీ**

చర్ల మే13( నిజం చెపుతాం) స్వతంత్ర భారతదేశంలో ఏడు దశాబ్దాలు గడిచిన నిరుపేద ప్రజలు ఇంకా బరకాల గూటిలోనే తల దాచుకుంటూ జీవనం గడుపుతున్నారని పేదోడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పేదోడి గూటిజోలికి వస్తే సహించేది లేదని సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు హెచ్చరించారు . మంగళవారం మండల పరిధిలో ఉన్న నిరుపేదల అందరిని సమీకరించి అర్హులైన పేద ప్రజల అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అనర్హులను తొలగించాలని డిమాండ్ చేస్తూ మండు టెండని సైతం లెక్కచేయకుండా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చాలామందికి ఇళ్ల స్థలాలు లేక, ఉండి సరైన స్థిర నివాసం లేక నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సైతం పక్కా ఇల్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు మధ్య నిరుపేదలు నలిగిపోతున్నారని ఆయన విమర్శించారు. భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఉండగా భర్త పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం లో ప్రభుత్వ విధానం తేటతెల్లమవుతుందని ఆయన మండిపడ్డారు. స్థానిక అధికార పార్టీ వారు , ప్రభుత్వ ఉద్యోగులే ఇందిరమ్మ ఇల్లు జాబితాను తయారు చేశారని అంటూ ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం అసలు మాకు ఎటువంటి సంబంధం లేకుండానే ఇందిరమ్మ కమిటీల పేరిట ఇందిరమ్మ ఇళ్ల జాబితా అధికార పార్టీ మల్లగుల్లాలై తయారు చేసి పక్కా ఇల్లు ఉన్నవారికి ఇల్లులు మంజూరు చేయడం జరిగిందని తెలుపుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు దృష్టి సారించి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జాబితా తయారుచేసి పేదవాడి గూడు కలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నో అవకతవకలతో ఇప్పటివరకు తయారు చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను వెంటనే రద్దుచేసి యుద్ధ ప్రతిపాదికన పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితాను తయారు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేజర్ గ్రామ పంచాయతీ జనాభా ప్రాతిపదికన మరికొన్ని ఇండ్లను మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పొనుపు గంటి సమ్మక్క, తాటి నాగమణి, దొడ్డి హరినాగ వర్మ, పామారు బాలాజీ సింగ్, వరదల వరలక్ష్మి, శాఖ కార్యదర్శి దున్న శివ సాయి, సోంది నారాయణ, కుర్సం రాంబాబు, శ్యామలకాంతయ్య, బండారి నరసయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నిరుపేద ప్రజలు పాల్గొన్నారు.

# అన్నవరంలో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి పుష్పయాగానికి తాపేశ్వరం సురుచి పుడ్స్ భక్తిపూర్వక సమర్పణ..



కాకినాడ జిల్లా అన్నవరం నిజం బ్యూరో (రామరాజు)మే 13:అన్నవరంలో జరుగుతున్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా, ఈరోజు నిర్వహించబడుతున్న శ్రీ పుష్పయాగం సందర్భంగా తాపేశ్వరం సురుచి ఫుడ్స్ వారు ప్రత్యేకంగా తయారు చేసిన తొమ్మిది రకాల మిఠాయిలను స్వామివారికి భక్తిపూర్వకంగా సమర్పించనున్నారుహౌతాపేశ్వరం నుండి వేద పండితుల నడుమ, హౌన్నవరం తీసుకునువెళ్ళిహౌహౌయంత్రం 7 గంటలకు నిత్య కళ్యాణ మండపంలో వీటిని భక్తులకు ప్రదర్శించి, శ్రీ పుష్పయాగంలో స్వామివారికిహౌసమర్పించి అనంతరం భక్తులకు ప్రసాదముగా వితరణ చేయనున్నారుహౌహౌఈ సందర్భంగా సురుచి అధినేత మల్లిబాబుహౌ మాట్లాడుతూ,హౌ గత ఐదు సంవత్సరాలుగాహౌహౌమేము ఎంతో ఆధ్యాత్మికంగా ఎంతో శ్రద్ధగా చేస్తున్న సేవ. స్వామివారి కృపతో ఈ పరమపవిత్ర కార్యాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించగలగడం ఆనందకరం," అని తెలిపారు.

# కాకినాడ జిల్లావ్యాప్తంగా ముమ్మర తనిఖీలు....



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు)మే 13:కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు జిల్లాలోని లాడ్జీలు, హెూటళ్లలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ప్రజల భద్రతే ధ్యేయంగా జిల్లాలో ఉన్న అన్ని పట్టణాల్లో హెూటళ్లు, లాడ్జీలు, గెస్ట్ హౌస్‌లను ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు యొక్క గుర్తింపు కార్డులను పరిశీలించి, రికార్డులు యందు వివరాలు నమోదు చేస్తున్నారు.తనిఖీలలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ప్రశ్నించి వారి ప్రయాణ కారణాలు, లగేజీని తనిఖీ చేస్తున్నారు. ప్రజల భద్రతకే లాడ్జిలు, వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎవరూ భయపడద్దని, తనిఖీ సమయంలో పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరుతున్నారు.

# రథోత్సవం లో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల




రాజుమండ్రి రాజానగరం నిజం బ్యూరో (రామరాజు)మే 13:- త్రివిధ దళాలకు ఘాటీ సుబ్రహ్మణ్య స్వామి వారి శక్తి, సామర్థ్యాలు తోడవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉ వ ము ఖ్య మం త్రి వ ర్యు లు, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం కర్ణాటకలోని ఘాటీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు (అర్చనలు, అభిషేకాలు, కళ్యాణోత్సవం) అనంతరం వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాల నడుమ రథోత్సవం లో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ , నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి

# ప్రొఫెసర్ త్రినాధ్ రావు కి మోడరన్ ఆత్మీయ సత్కారం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)మే 13..చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో..నిజం చెపుతాం న్యూస్..ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ ఎం. త్రినాద్ రావు మోడరన్ విద్యాసంస్థలలో జరుగుతున్న ఆరవ సెమిస్టరు వైవో పరీక్షలకు ఎగ్జామినర్ గా వచ్చారు. ఈ నేపద్యంలో మోడరన్ విద్యాసంస్థలఅధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు ఆయనను ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ.... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు అందుకున్న ప్రొఫెసర్ త్రినాధ్ రావు మోడరన్ విద్యాసంస్థలకు ఎగ్జామినర్ గా హాజరు కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పి. వెంకటేశ్వర్లు, సి. హెచ్. రాజేష్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో -ఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# తన్నీరు హరీష్ రావు ని వివాహానికి ఆహ్వానించిన కార్యకర్త రాజు..



ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెప్తాం ) 13నేడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి మా కూతురు వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించిన టీఆర్ఎస్ రాజు రజక

# దేశసైన్యానికి, నాయకత్వానికి దైవబలం మెండుగా ఉండాలి

**-మంత్రి కందుల దుర్గేష్**
**- మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్య స్వామిలో పూజలు**
**- జాతీయతను పెంపొందించే విషయంలో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్**
**- ఆపరేషన్ సిందూర్ తో దేశానికి ఆపదలను దూరం చేయాలని ప్రార్థనలు**






నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మే13 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం :పాకిస్థాన్ కు గట్టి గుణపాఠం చెప్పిన దేశసైన్యానికి, నాయకత్వానికి దైవబలం మెండుగా ఉండాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కాంక్షించారు. సైనికుల సంకల్ప బలానికి దైవ బలం తోడుగా ఉండాలని పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలనుసారం జనసేన తరపున పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, వీర మహిళలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటకతోపాటు ఇతర రాష్ట్రాల్లో షష్ఠ షణ్ముఖ క్షేత్రాలు, ఇతర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో మంత్రి కందుల దుర్గేష్ వేద మంత్రోచ్ఛరణల మధ్య అర్చనలు, అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరుని ఆశీస్సులు దేశ సైనికులకు తోడుగా ఉండాలని కాంక్షించారు. పాకిస్తాన్ ముష్కరులను అణచివేసేలా చూడాలని భగవంతున్ని ప్రార్థించానన్నారు. ఉద్రిక్త వాతావరణం మధ్య విధులు నిర్వహిస్తున్న సైనికులకు తోడుగా యావత్ దేశ ప్రజలు అందరూ అండగా ఉన్నామని భరోసానిచ్చారు. జాతీయతను పెంపొందించే విషయంలో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.తొలుత నిడదవోలు నుండి వేమగిరి మీదుగా మంత్రి కందుల దుర్గేష్ తో పాటుగా జనసైనికులతో ప్రారంభమైన బస్సు యాత్ర బిక్కవోలుకు చేరుకున్న అనంతరం ఎలాంటి విఘ్నాలు లేకుండా కార్యక్రమం సజావుగా జరగాలని ప్రఖ్యాత పురాతన లక్ష్మీ గణపతి వారి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఆ తర్వాత జాతీయపతాకాలు పట్టుకొని జనసైనికులతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ శ్రీ కుమార సుబ్రహ్మణ్య స్వామి సన్నిధి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రి దుర్గేష్ కు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మన దేశం ఆర్థికంగా, సైనిక శక్తిగా దృఢంగా ఉన్నా దేవుడి ఆశీస్సులు కూడా మెండుగా ఉండాలనే ఉద్దేశ్యంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన పిలుపుమేరకు బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించానని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో శత్రు సేనలను కట్టడి చేసి, దేశాన్ని కాపాడే గొప్ప శక్తిసామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం దేశ త్రివిధ దళాలకు మెండుగా ఉన్న నేపథ్యంలో వారి కోసం దేశమంతా ప్రార్థించే సమయమిది అని గుర్తుచేస్తూ నిర్వర్తించిన పూజలు సైనికులకు మరింత బలం చేకూర్చాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. దేశ ప్రజలు సురక్షితంగా ఉండాలన్నదే తమ ధ్యేయమన్నారు. సురులను కాపాడి అసురులను సంహరించిన సుబ్రహ్మణ్యస్వామిలా నేడు దుష్టముష్కరుల నుండి, ఉగ్రవాదం నుండి భారతదేశాన్ని కాపాడుతున్న నిజమైన సైన్యాధ్యక్షులు భారతసైనికులు అని మంత్రి దుర్గేష్ అన్నారు. భారత సైన్యం చూపిస్తున్న తెగువ, చేస్తున్న త్యాగం దృష్టిలో పెట్టుకొని వారికి ఆత్మస్థైర్యం, ధైర్యం ఇవ్వాలని దేవున్ని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు శాంతికాముకంగా ఉన్న భారతదేశంలో ఎలాంటి అరాచకాలు జరగొద్దని కాంక్షించినట్లు మంత్రి పేర్కొన్నారు. దేశ సమగ్రతకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అమాయకులైన 26 మంది పర్యాటకుల్ని పహల్గాంలో పొట్టన పెట్టుకున్న ఉగ్రమూకల్ని భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ తో ఇప్పటికే తుద ముట్టించిందని వెల్లడించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ మీద చేస్తున్న ధర్మ యుద్ధంలో భారత సైన్యానికి, ప్రధాని మోదీకి భగవంతుని ఆశీస్సులు, దైవబలం మెండుగా ఉండాలని ప్రార్థించామన్నారు. ఆపరేషన్ సిందూర్ తో దేశానికి ఆపదలను దూరం చేయాలని ప్రార్థనలు చేశామన్నారు. ఈ సందర్భంగా దేశం కోసం, దేశ సమగ్రత కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన సైనికులకు నివాళులు అర్పించారు. సరిహద్దుల్లో సైనికుల పోరాట స్ఫూర్తిని ప్రశంసించారు. కీలక సమయంలో దేశ ప్రజల ఐక్యత నిరూపితమైందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా జై జవాన్, భారత్ మాతాకీ జై, జయహెూ భారత్ అంటూ మంత్రి కందుల దుర్గేష్ నినదించారు.కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,ఏపీటీడీ సి డైరెక్టర్ గంటా స్వరూప,రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై వి శ్రీనివాస్, అనపర్తినియోజకవర్గం ఇంచార్జి మరెడ్డి శ్రీనివాస్, నియోజకవర్గం సమన్వయ కర్త ఆర్ నాగు, మండలం జనసేన అధ్యక్షులు ఇందనాల వీరబాబు,కూటమి, నాయకులు కార్యకర్తలు జనసేన వీరామహిళలు పాల్గొన్నారు.

# మహిళలు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- ఇన్నర్‌వీల్ క్లబ్ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరానికి విశేష స్పందన**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:13చిలకలూరిపేట: భారతదేశంలో మధ్యవయసు స్త్రీలు చాలా ఎక్కువగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్‌కు బలౌతున్నారని ఒమేగా హాస్పిటల్ రేడియేషన్ ఒంకాలజిస్ట్ డాక్టర్ గీతా రుక్మిణి చెప్పారు. మంగళవారం రామకృష్ణ మెమోరియల్ నర్సింగ్ హెూమ్, ఇన్నర్‌వీల్ క్లబ్ అఫ్ చిలకలూరిపేట సంయుక్త ఆధ్వర్యంలో, ఒమేగా కాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కాన్సర్ నిర్ధారణ పరీక్ష లు నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. పట్టణ, పరిసరాల ప్రాంతాల నుంచి మహిళలు విశేషంగా తరలివచ్చారు. కార్యక్రమానికి వచ్చిన మహిళలకు ఒమేగా హాస్పిటల్ రేడియేషన్ ఒంకాలజిస్ట్ డాక్టర్ గీతా రుక్మిణి అవగాహన కల్పిస్తూ క్యాన్సర్లపై అవగాహన లేకపోవడం వల్ల అవి ఎన్నో జీవితాలకు శాపంగా మారుతున్నాయన్నారు. . తొలినాళ్లలో గుర్తించలేకపోవడంతో ఏటా ఎంతోమంది మహిళలు వీటి బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వైకల్ (గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ మహిళలకు ఎక్కువగా సోకే క్యాన్సర్లలో నాలుగోదన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి కారణంగా మహిళలలొ పెరుగుతున్న ,గర్భాశయ ముఖద్వారా కాన్సర్లు ,రొమ్ము కాన్సర్లు కేసులు పెరుగతున్నాయని మహిళలు వీటిగురించి సరైన అవగాహన కలిగి ఉండాలని అశ్రద్ధ చేయకుండ డాక్టర్ల దగ్గరకి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలని సూచించారు. అనంతరం మహిళలకి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ వెల్లటూరి రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 45 మంది మహిళలకి పాపస్మియేర్ టెస్టులు ,40 మంది మహిళలకి రొమ్ము కాన్సర్ కి మామోగ్రామ్ టెస్టులు ఒమేగా కాన్సర్ హాస్పిటల్ వారు నిర్వహించారు. ఇంకా 60 మంది మహిళలకి ఔట్ పేషెంట్ గా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పట్టణంలో సీనియర్ గైనాకాలజిస్టులు డాక్టర్ కందిమల్ల జయమ్మ ,డాక్టర్ కొల్లా హేమంతి దేవి ,డాక్టర్ లావు అరుణ లు మహిళలకు వచ్చే పలు వ్యాధుల గురించి , తీసుకోవాల్సిన జాగ్రత్తల నుంచి అవగాహన కల్పించారు. మహిళలకి సంబధించిన గర్భాశయ ముఖద్వారా కాన్సర్ లక్షణాలు



,రొమ్ము కాన్సర్ లక్షణాలని ,వాటికి చేయించుకోవాలిసిన పరీక్షలు ,గురించి అక్కడికి వచ్చిన మహిళలకి వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వి పెద్దబ్బాయి, డాక్టర్ ప్రఫుల్లాదేవి, డాక్టర్ నాగ హర్షిత, డాక్టర్ రేష్మ, డాక్టర్ శ్వేత తో పాటు ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గట్టు సరోజిని, నార్నే జయలక్ష్మి, రామకృష్ణ మెమోరియల్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి ఒడి గా నన్నయను తీర్చిదిద్దుతాం...

**- వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ**

రాజమండ్రి జిల్లా రాజనగరం నిజం బ్యూరో (రామరాజు)మే 13:ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్ది ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ, అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎన్.వి. శివరామ ప్రసాద్, డీన్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఆచార్య బి. జగన్మోహన్ రెడ్డి పరిశీలించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కొన్ని ప్రత్యేక ప్రాంతాలు గుర్తించి అరుదైన మొక్కలను నాటాలని, బొటనికల్ గార్డెన్ ను అభివృద్ధి చేయాలని పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో వృక్షాలు పెంచడం ద్వారా అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన వాతావరణం లభిస్తుందన్నారు. ఆ వృక్షాలు పక్షులకు ఆశ్రయమవుతాయని, మనకు నీడను అవసరమైన ఆక్సిజన్ ను అందిస్తాయని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణం అంతా రాతి నేల అని విస్తారమైన వేడితో ఉ ంటుందని, కాబట్టి ఈ ప్రాంతంలో విస్తారమైన మొక్కలు నాటి, చెట్లను సంరక్షించాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయాన్ని అరుదైన మొక్కలు, చెట్లతో జీవవైవిద్యానికి నెలవుగా, ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతామన్నారు. ఎన్.వి. శివరామ ప్రసాద్ మాట్లాడుతూ వీసీ ఆహ్వానం మేరకు విశ్వవిద్యాలయాన్ని పరిశీలించామని, అటవీశాఖ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అరుదైన మొక్కలతో బొటనికల్ గార్డెన్ ను ఏర్పాటు చేస్తామని, బోటనీ విద్యార్థులకు విద్య, పరిశోధనకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించి



ఏ ఏ ప్రాంగణంలో మొక్కలు అవసరమో గుర్తించి వాటి స్థానంలో మొక్కలు వేస్తామన్నారు. వీసీ సూచన మేరకు వర్షకాలం నాటికి విశ్వవిద్యాలయం ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దుతామన్నారు.

# ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోవాలి..

**- స్టేషన్ ఆవరణలో న్యాయవాదుల,పారా లీగల్ వాలంటీర్ల పేర్ల పట్టిక**
**- లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,న్యాయవాది ఎం.రఘు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే13 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి రజినీ మేడం ఆదేశానుసారం గోపాల్ పేట పోలీసు స్టేషన్ సందర్శించి, స్టేషన్ ఆవరణలో జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ న్యాయవాదుల మరియు పార లీగల్ వాలంటీర్లు పేర్లు మరియు నెంబర్లు గల పట్టిక అంటించి అక్కడ సిబ్బందికి ఉచిత న్యాయ సేవా అవసరం ఉన్నవాళ్ళని ఈ నంబర్లకు సంప్రదించిన అర్హులైన వారికి ఉచిత న్యాయ సేవా అందిస్తామని తెలియచేయడమైనది. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ ఐ ఈ . నరేష్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్/ న్యాయవాది ఎం. రఘు, పి ఎల్ వి అహ్మద్, రాజేందర్ కుమార్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే13 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బూసని అశోక్ కుమారుడు గౌతమ్ ప్రమాదవశత్తు రోడ్డు ప్రమాదంలో కాళ్లను కోల్పోయాడు.ఈ క్రమంలో వైద్యం చేయించుకునేందుకు తమ ఆర్థిక స్తోమత లేదని, వైద్యపరమైన ఆర్థిక సహాయ సహకార అందించాలని కుటుంబ సభ్యులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని కోరడంతో అందుకు స్పందించిన ఆయన ప్రభుత్వ పరంగా చికిత్స నిమిత్తం 1లక్ష 25 వేల రూపాయల ఎల్ వో సి ని మంజూరు చేయించారు.మంజూరైన ఎల్ వో సి ని మంగళవారం ఎమ్మెల్యే హైదరాబాదులోని తన కార్యాలయం లో బాలుడి తండ్రి అశోక్ అందజేశారు.ఆపద కాలంలో ఆర్థిక స్తోమత లేని తమ కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలిచారని అడిగిన వెంటనే ప్రభుత్వపరంగా ఎల్ వో సి మంజూరు



చేయించి తన కుమారుడికి వైద్యపరమైన సహాయం అందించినందుకు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీసీ కెమెరాల వలన దొంగతనాలు అరికట్టవచ్చు

**- పెద్దమందడి ఎస్ఐ శివకుమార్**

పెద్దమందడి మండల రిపోర్టర్ మే 13(నిజంచెపుతాం) సీసీ కెమెరా వలన దొంగతనాలు అరికట్టవచ్చని పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ అన్నారు సోమవారం మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం ఆవరణంలో శివాజీ యూత్ ఆద్వర్యంలో సీసీ కెమెరాలపై ఎస్సై శివకుమార్ అవగాహన కల్పించారు సీసీ కెమెరాలకు దాతలు ముందుకు రావాలని ఎస్ఐ శివకుమార్ అన్నారు గ్రామంలోని సిసి కెమెరాలు పెట్టడం వల్ల దొంగతనాలు అరికట్టవచ్చు గ్రామంలో భద్రత ఉంటుందని వారు అన్నారు బయటివారు ఎవరన్నా దొంగతనం చేస్తే సీసీ కెమెరాల నుండి నేరస్తులను గుర్తించవచ్చు అన్నారు గ్రామంలో సిసి కెమెరాలు బిగిస్తే నేరాలు తగ్గుతాయి అన్నారు సీసీ కెమెరాల కోసం గ్రామంలోని దాతలు ముందుకు రావాలని వారు కోరారు త్వరలోనే గ్రామంలోని సీసీ కెమెరాలు బిగించాలని అన్నారు మండలంలోని ప్రతి గ్రామంలోని సిసి కెమెరాలు బిగించాలని అన్నారు ఈ



కార్యక్రమంలోని చత్రపతి శివాజీ యూత్ సభ్యులు. మరియు కొన్నారు శ్రీనివాసరెడ్డి. అశోక్ రెడ్డి . కొత్రపాటి సుదర్శన్. గ్రామ నాయకులు వెంకట్ రెడ్డి, కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డి. శేఖర్ రెడ్డి. గోపాల్ నిరంజన్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం పై అవగాహన సదస్సు

**- డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య.**

వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండలం నగరాల సెంటర్ వన్ లో ఉపాధి హామీ పథకం కార్మికుల చట్టాల గురించి వివరిస్తున్న డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య. వేసవి తాకిడి అధికంగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బ తాగకుండా టెంటు, ఓ ఆర్ ఎస్,ఎయిడ్ కిట్, అందుబాటులో ఉండాలని తెలియజేశారు. గ్రామంలో కల్తీసారా కల్లు లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరియు గుట్కా, గంజాయి, కిక్కాయిన్, హెరాన్ తదితర మత్తు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. నీరు పేదలు మహిళలు చిన్నపిల్లలు ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయవాదిని నియమించుకునే అవకాశం ఉందని తెలియజేశారు. న్యాయ సహాయం ను పొందుటకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది జి



వెంకటస్వామి, శ్రీరంగాపూర్ ఏ ఎస్ ఐ మన్యపు రెడ్డి వారి సిబ్బంది, పారాలిగల్ వాలంటీర్లు బంకల రవీందర్, దయాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, నవనీత్ కుమార్ మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ వికాస్ పథకం ఇంటర్వ్యూ...

వెల్దండ (నిజం చెపుతాం) మే 13:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల పరిశీలనలో భాగంగా మంగళవారం వెల్దండ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కేటగిరీల వారీగా ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఇందులో చెర్కూర్, పెద్దాపూర్, కుప్పగండ్ల, చౌదర్ పల్లి, రాఘయపల్లి, బర్కత్ పల్లి, చెదురుపల్లి,బొల్లంపల్లి, నారాయణపూర్,మర్రి గుంత తండా,శంకర్ కొండతండా, పలుగుతండా,గానుగట్టు తండా గ్రామాలు తండాల నుంచి వచ్చిన దరఖాస్తుదారులకు ఇన్చార్జి ఎంపీడీవో లక్ష్మణ్ నాయక్, ఏపీవో ఈశ్వర్ జి,ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్-వెల్దండ, కెనరా బ్యాంక్ మేనేజర్- పెద్దాపూర్, గ్రామపంచాయతీ సెక్రటరీలు ఇంటర్వ్యూ నిర్వహించారు.



# శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 13కార్మికుల శ్రమను దోచుకోవడానికే కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తీసుకోవచ్చిందని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్ రాజ్ ఆరోపించారు.మంగళవారం రోజున ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం విశ్రాంతి ఉద్యోగుల భవనంలో పిల్లి శంకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వ%శీ% చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,అసంఘటితరంగా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ అధీనంలోనే ఉండాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలి, స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించాలి ఉద్యోగ భద్రత కల్పించాలీనీ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఫ్రీ బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోని నెలకు 10000 రూపాయలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం 10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మిక-ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలనీమే-20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్,ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్,ఇంజ హేమలత, సోమన సబిత, కోశాధికారి బీరకాయల మల్లేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, చిలువేరు అంజయ్య, సామల భాస్కర్, ముంతాజ్ బేగం, బాగుల వసంత, పబ్బాల రాజు, ముదిగొండ బసవయ్య, చొప్పరి సత్తయ్య, దుబ్బాక సంజీవ,ఎర్ర సీమాన్,చేరాల లింగయ్య,పుట్ట రమేష్, దాసరి లక్ష్మయ్య, అనసూర్య, లక్ష్మి,సంధ్య,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయాలి..





**- భావి తరాలకు భూమిని కాపాడుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 13 (నిజం చెపుతాం)జిల్లాలో ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి మంగళవారంనాగవరం రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ భూసారం తగ్గిపోయిందని, ప్రతి సంవత్సరం డి. ఏ.పి., యూరియా వంటి రసాయనిక ఎరువులు వాడుతూ పోతే అనతి కాలంలోనే భూమి నిస్సత్తువగా మారిపోయి భావితరాలకు పంటలు రాకుండా చవట నేలగా మారిపోతుందన్నారు.భావితరాలకు సైతం భూమి ఉపయోగపడి పంటలు పండాలంటే సేంద్రీయ వ్యవసాయం చేయాలని రైతులను కోరారు.పంట వేసే 45 రోజుల ముందు జీలుగా పచ్చ రొట్ట పెసర జనుము వంటి పంటలు సాగు చేసి వాటిని భూమిలో దుక్కడం వల్ల మంచి సేంద్రియ ఎరువుగా మారుతుందని తెలిపారు. దీనితో పాటు పశువుల ఎరువు వాడటం వల్ల అధిక దిగుబడి రావటమే కాకుండా భూమి సారవంతంగా మారుతుందన్నారు. జిల్లాలో జీలుగ విత్తనాలు 1010 క్వింటాలు సరఫరా అయ్యాయని, మరో రెండు వేల క్వింటాళ్ల విత్తనాలు పంపించాల్సిందిగా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు నేస్తం అనే కార్యక్రమం ద్వారా ఆన్లైన్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ సాగు, తెగుళ్ళ నివారణ పై సలహాలు,సూచనలు ఇస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.భారత దేశంలో ఆయిల్ పామ్ కు చాలా డిమాండు ఉందని, రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు ఆలోచించాలని సూచించారు.పంట చేతికి వచ్చే వరకు రైతులకు అంతరపంట సహాయం కింద ఎకరాకు 4 వేల రూపాయలు సహాయం చేస్తుందన్నారు. ఆన్లైన్ ద్వారా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు సుచరిత మాట్లాడుతూ ఆకుపచ్చ వ్యవసాయం చేయడం వల్ల భూమి సారవంతంగా మారటంతో పాటు అధిక దిగుబడి, పంట తెగుళ్లు తగ్గుతాయని సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ మాట్లాడుతూ జీలుగా పచ్చ రొట్ట విత్తనాలు పిఎసిఎస్ కేంద్రాలలో ఇస్తారని వాటిని పొలాల్లో పండించి పూత దశలో రోటోవేటర్ ద్వారా దున్నటం వల్ల మట్టిలో కలిసిపోయి నేల సారవంతంగా మారుతుందన్నారు. ప్రస్తుతము జిల్లాకు ఒక వెయ్యి పది క్వింటాలు విత్తనాలు వచ్చాయని త్వరలోనే మరిన్ని క్వింటాళ్లు వస్తాయని ప్రతి రైతు పచ్చరొట్ట, పెసర, జీలుగా పంటలు తప్పనిసరిగా సాగు చేయాలని తెలిపారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి,వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 13 (నిజం చెపుతాం)మంగళవారం రాజనగరం వరి కొనుగోలు కేంద్రాన్ని, చిట్యాల వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు.అకాల వర్షాలు పడుతుండటంతో రైతులు వరికొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు పడే అవకాశం ఉందని, అందువల్ల మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను దించుకొని వెంటనే తిరిగి పంపాలని మిల్లర్లను సూచించారు. సన్నరకంతో పాటు మరిత దొడ్డు రకం వడ్లు తీసుకోవాలని మిల్లరును సూచించారు. వెంకటేశ్వర మిల్లు లో ధాన్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు.రాజనగరం వరి కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన వడ్లను కలెక్టర్ పరిశీలించారు. తేమశాతం వచ్చిన వెంటనే వడ్లు తూకం వేసి మిల్లుకు పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు.సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 13 (నిజం చెపుతాం)మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్గల్, కొత్తకోట, పెబ్బేరు రహదారుల విస్తరణ పై సమీక్ష నిర్వహించారు.రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్ లు జారీ చేసి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రమణ్యం,స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు..

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 13 (నిజం చెపుతాం తమ వ్యక్తిగతమైన కారణాలవల్లగాని, కుటుంబ కలహాల వల్లగాని, ఇతరుల చేత బాధించబడినా,మరే కారణాల వల్లగాని బాధితులు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో గాని, తమకు గాని వచ్చి ఫిర్యాదు చేయాలేగాని విధినిర్వహణలలో ఉన్న ప్రభుత్వ అధికారుల ముందు, ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆత్మహత్యకు పాల్పడే ప్రయత్నాలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా వారిపై కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలియజేసారు.మేనమామ, సోదరుడి నుండి ప్రాణహాని ఉందని, తనకు రావలసిన ఆస్తులను ఇప్పించాలని కోరుతూ పోలీసులకు సంబంధం లేని విషయంలో,బెదిరించే నెపంతో జంగాలగుట్టకు చెందిన శిరువాటి శంకర్ తన భార్య ముగ్గరు పిల్లలపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనను జిల్లా పోలీస్ అధికారి ఉదహరిస్తూ పోలీస్ అధికారులకు సంబంధంలేని విషయంలో, జిల్లా పోలీసు కార్యాలయం ముందు న్యూసెన్స్ చేసినందుకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలియ జేసారు.ఇక మీదట ప్రభుత్వ కార్యాలయాల ముందు, ప్రభుత్వ అధికారుల ముందు ఇలా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే ఆ సన్నివేశాన్ని వీడియో చిత్రీకరణ చేసి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది.ఈ విషయాన్ని గ్రహించి తమ తమ న్యాయపరమైన సమస్యలను, ఫిర్యాదులను ప్రజలు పోలీసువారి వద్దకు నేరుగా వచ్చి న్యాయపరంగా, చట్టపరంగా పరిష్కరించుకోవాలి గాని అధికారులకు, వారి విధులకు ఆటంకం కలిగించవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం.**
**- బయ్యారం మండలంలో లక్ష్మీనరసింహాపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన.**
**- బయ్యారం పెద్ద చెరువును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం.**
**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**





బయ్యారం:మే. 13.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం లక్ష్మీనరసింహాపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లక్ష్మి నర్సింహపురం,గంధంపల్లి ప్రజా బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగించారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందనివివరించారు.అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు.ఈ నెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. మన రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు,కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం,ఏడాదిన్నర కాలంలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం.ఇంకో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగ భాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున



12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధికి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. గంధంపల్లిలోని ఇందిరమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలకు అంకితం చేశారు. గంధం పల్లి ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చే అవకాశాలను పరిశీలించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో కానీ మండలంలో కానీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఒక దరఖాస్తు ఇస్తే దాని పరిష్కరించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, వైరా ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్ ,ఆర్డీవో కృష్ణవేణి,మూల మధూకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,తిరుమల చంద్రారెడ్డి,గుంజ వీరస్వామి,చెరుకుపల్లి నర్సయ్య,షేక్. బాబా అన్ని విభాగాల జిల్లా అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణం పార్లమెంట్

ఏప్రిల్ 22న పహల్గాంలో అమాయకులైన టూరిస్టులపై ఉగ్రదాడి, తదనంతరం మే 7న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో భారత పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తత తీవ్రమై యుద్ధ వాతావరణం ఏర్పడిన నేపథ్యంలో శనివారంనాడు ఇరు దేశాల డిజిఎంఓలు కాల్పుల విరమణ ప్రకటన చేయడం సానుకూల పరిణామం. అయితే, ఆ ప్రకటన సిరా ఆరకమునుపే సరిహద్దు ప్రాంతాల్లో పాక్ కాల్పులకు పాల్పడడం, భారత దళాలు వాటిని తిప్పికొట్టడం వంటి చర్యలతో ఉద్రిక్తత కొనసాగుతూనే వుందని స్పష్టమవుతోంది. సోమవారంనాడు ఇరు దేశాల డిజిఎంఓల మధ్య చర్చలు జరిగినా అవి చాలా ప్రాథమికమైనవే. ఇవి మరింత ముందుకుపోయి సరిహద్దులో సంపూర్ణ శాంతియుత పరిస్థితులు ఏర్పడాలన్నది ప్రజల ఆకాంక్ష. అయితే, అటు పాకిస్థాన్‌లో ముస్లిం ఛాందస శక్తులు చెప్పినట్టు ఆడే ప్రభుత్వం, ఇటు భారత్‌లో హిందుత్వ శక్తుల నేతృత్వంలోని సర్కారు వున్న నేపథ్యంలో ఆ ఆకాంక్ష ఎంతవరకు నెరవేరుతుందో మరి! ఏది ఏమైనప్పటికీ అది ఏ రూపంలో వున్నా ఉగ్రవాదాన్ని తుదముట్టించాల్సిందే!ఇరు దేశాలమధ్య కాల్పుల విరమణ ప్రకటన రావడానికి ముందే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించడంతో కీలకమైన ద్వైపాక్షిక వివాదంలో అగ్ర రాజ్యం పెత్తనం బట్టబయలైంది. 'మధ్యవర్తిత్వం చేశాం. ఒక రాత్రంతా సుదీర్ఘ చర్చలు జరిపాం' అంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై విమర్శలు వెల్లువెత్తుతుండగానే ఆదివారం మరో వివాదాస్పద పోస్టు చేశారు. తాజా పోస్టులో ఆయన కాశ్మీర్ సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తానని పేర్కొనడం మరింత వివాదాస్పదంగా మారింది. ద్వైపాక్షిక అంశంలో అమెరికా జోక్యం అంతటా చర్చనీయాంశంగా మారింది. ఇంటా బయటా ఈ విషయమై విమర్శలు వెల్లువెత్తడంతో భారత ప్రభుత్వం నష్ట నివారణ చర్యలకు పూనుకున్నట్లు కనిపిస్తోంది. ఆదివారంనాడు సైనిక దళాల ప్రధానాధికారి (సిఒఎఎస్) సమీక్షించి, పాకిస్తాన్ ఒప్పంద ఉల్లంఘనలకు పాల్పడిన పక్షంలో తగిన చర్యలు తీసుకునేందుకు సైనిక కమాండర్లకు పూర్తి అధికారాలు అప్పగించారన్న ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో జరిగిన అత్యున్నతస్థాయి సమావేశంలో ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్‌తో పాటు పిఓకే అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారని ప్రభుత్వ వర్గాలు మీడియాకు తెలిపాయి. ఆ వర్గాలు చెప్పిన సమాచారం ప్రకారం 'అటు నుండి తుపాకి గుళ్లు వస్తే.. ఇటు నుండి మిసైల్స్ ప్రయోగించాలి అని మోడీ చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదు' అని అన్నారనీ, ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్తాన్‌కు మరో మార్గం లేదనీ ప్రధాని ఈ సమావేశంలో అన్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసి పోలేదు. పాక్ దాడికి దిగితే, భారత్ ఎదురు దాడి చేస్తుంది.' అని ఆయన అన్నారని మీడియాకు వెల్లడించారు. సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలోనూ గంభీర వచనాలే!ఇన్ని మాటలు చెప్పిన ప్రధాని లేదా భారత విదేశాంగ శాఖ అమెరికా జోక్యం గురించి స్పష్టం చేయకపోవడం వాస్తవాలను దాచిపెట్టడం, తద్వారా ప్రజలను వంచించడమే అవుతుంది. ఇప్పటికైనా భారత ప్రభుత్వం ఈ విషయంలో జరిగిందేమిటో ముఖ్యంగా అమెరికా పాత్ర ఏమిటో నిజాలు వెల్లడించాలి. భారత్ పాక్ మధ్య ద్వైపాక్షిక

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం.**
**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 13,( నిజం చెప్తాం న్యూస్)ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహాపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం%జూ% కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు.ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్లు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ఎల్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.ఏఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, సూపర్డెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.